# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 46 | పేజీలు: 5 | వెల: రూ.4/- | బుధవారం 8 అక్టోబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## ఈపీఎస్ కనీస పెన్షన్ పెంపు?

**రూ.1000 నుంచి 2,500కు పెంచనున్న ఈపీఎఫ్‌వో**

**10-11న జరిగే సమావేశంలో నిర్ణయం తీసుకునే అవకాశం**

న్యూఢిల్లీ, అక్టోబర్ 7, నమస్తే ఉదయం: ఈపీఎస్ పెన్షనర్లకు శుభవార్త. ప్రస్తుతం 1,000 రూపాయలుగా ఉన్న కనీస పెన్షన్ త్వరలో 2,500 రూపాయలు అయ్యే అవకాశం ఉంది. ఈ నెల 10-11 తేదీల్లో బెంగళూరులో జరిగే ఈపీఎఫ్‌వో సెంట్రల్ బోర్డు ఆఫ్ ట్రస్టీస్ (సీబీటీ) సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకోనున్నారు. పెన్షన్ పెంపు ప్రతిపాదనకు ఈ సమావేశంలో ఆమోదం పొందితే 11 ఏండ్ల తర్వాత అతి పెద్ద పెన్షన్ పెంపు అవుతుంది. రూ.1,000 కనీస పెన్షన్ విధానాన్ని 2014లో ప్రవేశపెట్టారు. అప్పటి నుంచి ఈ విధానంలో పెన్షనర్లకు ఒక్క రూపాయి కూడా పెంచలేదు. దేశవ్యాప్తంగా సుమారు 30 లక్షల మంది ఈ కనీస పెన్షన్‌నే అందుకుంటున్నారు.

### బీసీ రిజర్వేషన్ల అంశాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న

# కాంగ్రెస్ ప్రభుత్వం

## మంత్రులు అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష

**అభిషేక్ సింఘ్వీతో తాజాగా చర్చ**



**హైదరాబాద్, అక్టోబర్ 7 (నమస్తే ఉదయం)**

బీసీ రిజర్వేషన్ల అంశాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. సామాజిక న్యాయం దిశగా చారిత్రాత్మక నిర్ణయంగా భావిస్తున్న ఈ వ్యవహారంలో ఏ మాత్రం నిర్లక్ష్యం జరగకుండా ఉండేందుకు సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నారు. బుధవారం హైకోర్టులో కేసు విచారణకు రానున్న సందర్భంగా మంత్రులు, న్యాయనిపుణులుతో చర్చించారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశం సామాజిక సమతుల్యతకు సంబంధించిన కీలకమైన అంశమని ప్రభుత్వం భావిస్తోంది. కేసు పురోగతిని గంట గంటకు పర్యవేక్షిస్తూ, న్యాయపరంగా ఏ మార్పులు వచ్చినా తక్షణమే వ్యూహాన్ని ..మిగతా 2లో



### హిమాచల్‌లో

# ఘోర ప్రమాదం

**బస్సుపై విరిగిపడిన కొండచరియలు.. 18 మంది మృతి**

**హిమాచల్ ప్రదేశ్‌లోని బిలాస్‌పూర్ జిల్లాలో ప్రమాదం**

**ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 35 మంది ప్రయాణికులు**

**కొనసాగుతున్న సహాయక చర్యలు**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 7 (నమస్తే ఉదయం)**

హిమాచల్ ప్రదేశ్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. బిలాస్‌పూర్ జిల్లాలో కొండచరియలు విరిగిపడటంతో ఓ టూరిస్టు బస్సు ధ్వంసమై 18 మంది దుర్మరణం చెందగా, పలువురు గాయపడ్డారు. ఈ ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో దాదాపు 35 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి, శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికి తీస్తున్నారు. హర్యానాలోని రోహ్‌తక్ నుంచి హిమాచల్ ప్రదేశ్‌లోని ఘుమర్విన్‌కు ప్రైవేటు బస్సు బయలుదేరింది. ఝుండూతా అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని బలూఘాట్ ప్రాంతానికి చేరుకున్న సమయంలో ..మిగతా 2లో

### తెలంగాణ టీడీపీ నేతలతో చంద్రబాబు

# కీలక సమావేశం



**సమర్థుడికే పగ్గాలు**

**ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో సమావేశం**

**టీడీపీ బలోపేతంపై చంద్రబాబు ఫోకస్**

**కమిటీల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్**

**అమరావతి, అక్టోబర్ 7 (నమస్తే ఉదయం)**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు చాలా కాలం తర్వాత తెలంగాణ పార్టీ వ్యవహారాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. తెలంగాణలో పార్టీకి మళ్లీ పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా ఆయన కీలక నేతలతో సమావేశమయ్యారు. సంస్థాగత నిర్మాణంపై దృష్టి పెట్టి, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకలాపాలను ముమ్మరం చేయాలంటూ తెలంగాణ టీడీపీ నేతలకు దిశానిర్దేశం చేశారు. అమరావతిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం తెలంగాణకు చెందిన పలువురు సీనియర్ టీడీపీ నేతలు చంద్రబాబుతో భేటీ అయ్యారు. ఈ ..మిగతా 2లో

### హైకోర్టు తీర్పుకు లోబడే

# గ్రూప్-1 నియామకాలు

## స్టే ఇచ్చేందుకు నిరాకరించిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, అక్టోబర్ 7 (నమస్తే ఉదయం)**

తెలంగాణ గ్రూప్-1 నియామకాలపై అడ్డంకులు తొలిగాయి. దీనిపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. దీంతో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు ఊరట లభించింది. హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చే తుది ఉత్తర్వులకు అనుగుణంగా నియామకాలు ఉండాలని స్పష్టం చేసింది. గ్రూప్-1 నియామకాలపై ఇటీవల హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై పలువురు అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులకు అనుగుణంగా.. ఎంపికైన వారికి నియామక పత్రాలు అందిచడంపై స్టే ఇవ్వాలని కోరారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయమాల్య బాగ్జిల ధర్మాసనం విచారణ జరిపింది. సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులపై డివిజన్ బెంచ్ మధ్యంతర ఆదేశాలు ఇవ్వడంపైనా ..మిగతా 2లో




## స్థానిక ఎన్నికల్లో పోటీకి

# మల్లన్న సిద్ధం

2

**పార్టీకి గుర్తు కేటాయించాలని హైకోర్టులో పిటిషన్**

**తగు చర్యలు తీసుకోవాలని ఈసీని ఆదేశించిన హైకోర్టు**

### భౌతిక శాస్త్రంలో

# ముగ్గురికి నోబెల్

2





2

### పీసీ ఘోష్ కమిషన్‌పై

# విచారణ

**12వ తేదీకి వాయిదా వేసిన హైకోర్టు**

# పీసీ ఘోష్ కమిషన్‌పై విచారణ

## 12వ తేదీకి వాయిదా వేసిన హైకోర్టు

హైదరాబాద్, అక్టోబర్ 7 (నమస్తే ఉదయం)



కాళే శ్వరం ప్రాజెక్ట్‌పై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను ఆధారంగా చేసుకొని చర్యలు తీసుకోవద్దని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు, మాజీ మంత్రి హరీశ్ రావు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను తెలంగాణ హైకోర్టు వచ్చే నెల 12వ తేదీకి వాయిదా వేసింది. ఈ సందర్భంగా హైకోర్టు ఇప్పటికే ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కమిషన్ నివేదిక ఆధారంగా ప్రభుత్వం చర్యలు చేపట్టకూడదని కేసీఆర్, హరీశ్ తమ పిటిషన్లలో వాదించారు. ఆ నివేదికను పూర్తిగా రాజకీయ ఉద్దేశ్యాలతో రూపొందించారని, దాని ఆధా రంగా చర్యలు తీసుకోవడం చట్టపరంగా సరైంది కాదని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో హైకోర్టు తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు కమిషన్ రిపోర్ట్ ఆధారంగా ఎటువంటి చర్యలు తీసుకోరాదని స్పష్టంగా ఆదేశించింది. కమిషన్ తరఫున లాయర్ నిరంజన్ రెడ్డి ఈ విచారణ సందర్భంగా కౌంటర్ అఫిడవిట్ సమర్పించకపోవడంపై క్షమాపణలు కోరారు. కొన్ని వివరాలు సేకరించడంలో ఆలస్యం జరిగిందని, త్వరలోనే సమగ్రమైన కౌంటర్ సమర్పిస్తామని కోర్టుకు తెలిపారు. హైకోర్టు ఆయన వివరణను అంగీకరించి, తదుపరి విచారణ తేదీని నిర్ణయించింది. ఇక ఇదే కేసులో మాజీ ముఖ్య కార్యదర్శి శైలేంద్ర కుమార్ జోషి, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ దాఖలు చేసిన పిటిషన్లపై కూడా హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను పొడిగించింది. కమిషన్ నివేదికలో తమ పేర్లు ప్రస్తావించబడిన నేపథ్యంలో ప్రభుత్వం తమపై చర్యలు తీసుకోకుండా ఉండాలని వారు కోర్టును ఆశ్రయించారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే పీసీ ఘోష్ కమిషన్ నివేదికను సీబీఐకి పంపిన విషయం తెలిసిందే. అయితే హైకోర్టు, ఆ నివేదిక ఆధారంగా నేరుగా చర్యలు చేపట్టకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. సీబీఐ తన స్వతంత్ర విచారణను చట్టపరమైన విధానాల ప్రకారం కొనసాగించవచ్చని పేర్కొంది. ఈ కేసుకు సంబంధించిన తదుపరి విచారణ వచ్చే నెల 12న జరగనుంది. అప్పటి వరకు కమిషన్ నివేదిక ఆధారంగా మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ సీఎస్ జోషి, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్‌లపై ఎటువంటి చర్యలు తీసుకోరాదని హైకోర్టు స్పష్టం చేసింది.



## బీసీ రిజర్వేషన్ల అంశాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి...

సవరించుకునేలా ప్రత్యేక టీమ్‌ను సీఎం రేవంత్ ఏర్పాటు చేశారు. న్యాయ పోరాటంతో పాటు రాజకీయ, సామాజిక వర్గాల మద్దతు కూడగట్టే ప్రయత్నాలు కూడా సమాంతరంగా కొనసాగుతున్నాయి. సుప్రీంకోర్టు నుంచి హైకోర్టు దాకా ప్రతి దశలోనూ బీసీల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం తన పూర్తి శక్తిని వినియోగిస్తోంది. సుప్రీంకోర్టులో జరిగిన విచారణ సందర్భంగా తెలంగాణ తరఫున ప్రముఖ న్యాయ నిపుణులు అభిషేక్ సింఘ్వి, సిద్దార్థ దవే లు హాజరై వాదనలు వినిపించారు. ఈ విచారణకు ముందే సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన దిశానిర్దేశాలు ఇవ్వడంతో, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి లతో కూడిన బృందం ఢిల్లీ వెళ్లి న్యాయ నిపుణులతో విస్తృతంగా చర్చించింది. కేసు ప్రాధాన్యత దృష్ట్యా భట్టి విక్రమార్క, మంత్రుల బృందం స్వయంగా సుప్రీంకోర్టు విచారణను ప్రత్యక్షంగా పర్యవేక్షించింది. ఈ క్రమంలో మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సింఘ్వి తో ఫోన్ లో మాట్లాడారు. బుధవారం హైకోర్టులో జరగనున్న బీసీ రిజర్వేషన్ల కేసు విచారణకు స్వయంగా హాజరై వాదనలు వినిపించాలని ఆయన కోరారు. ఈ విషయమై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఢిల్లీలో సింఘ్విని కలసి ఇదే విషయమై విజ్ఞప్తి చేశారు. బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత సున్నితమైనదని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా న్యాయస్థానంలో బలమైన వాదనలు వినిపించాలని వారు కోరారు. హైకోర్టులో జరగనున్న విచారణకు ముందు, కేసు పురోగతిపై సమగ్ర సమీక్ష జరపాలని సీఎం నిర్ణయించారు.

## హిమాచల్‌లో ఘోర ప్రమాదం

మొదటి పేజీ తరువాయి...

ఈ దుర్ఘటన సంభవించింది. బస్సుపై కొండ చరియలు విరిగిపడటంతో వాహనం పూర్తిగా శిథిలాల కింద చిక్కుకుపోయింది. సమాచారం అందుకున్న వెంటనే సహాయక బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి. ఈ ఘటనపై ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## స్థానిక ఎన్నికల్లో పోటీకి మల్లన్న సిద్ధం

### పార్టీకి గుర్తు కేటాయించాలని హైకోర్టులో పిటిషన్

### తగు చర్యలు తీసుకోవాలసి ఈసీని ఆదేశించిన హైకోర్టు

హైదరాబాద్, అక్టోబర్ 7 (నమస్తే ఉదయం) : తెలంగాణ రాజ్యాధికార పార్టీ స్థానిక ఎన్నికలకు సన్నద్ధం అవుతోంది. బిసిలకు రాజ్యాధికారం లక్ష్యంగా ఏర్పడ్డ ఈ పార్టీ రానున్న స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని చూస్తోంది. ఈ మేరకు పార్టీ వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయ పార్టీ గుర్తింపు, పార్టీ గుర్తుపై హైకోర్టులో మల్లన్న పిటిషన్ దాఖలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు వీలు కల్పించాలని పిటిషనర్ నవీన్ కోరారు. ఈ పిటిషన్‌పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ అభ్యర్థనను పరిశీలించి చట్ట ప్రకారం చర్యలు తీసుకో వాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. కాగా.. తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు, రాజ్యాధికారం లక్ష్యంగా ఇటీవల తెలంగాణ రాజ్యాధికార పార్టీని తీన్మార్ మల్లన్న స్థాపించిన విషయం తెలిసిందే. సెప్టెంబర్ 17న తాజ్ కృష్ణ హోటల్‌లో పార్టీని స్థాపించారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ జెండాను ఎరుపు, ఆకుపచ్చ రంగుల్లో రూపొందించారు. జెండా మధ్యలో పిడికిలి బిగించిన చేయితో పాటు కార్మిక చక్రం, వరి కంకులు ఉన్నాయి. జెండాపై భాగంలో ఆత్మగౌరవం, అధికారం, వాటా నినాదాలను రాశారు. పిడికిలి కింది భాగంలో పార్టీ పేరును ముద్రించారు. అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని న్యాయస్థానాన్ని మల్లన్న కోరడం.. చట్టపరంగా చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో... మల్లన్నకుఎన్నికల సంఘం ఎలాంటి గుర్తును కేటాయిస్తుందో అన్న ఆసక్తి పెరిగింది.



## భౌతిక శాస్త్రంలో ముగ్గురికి నోబెల్

### ప్రకటించిన నోబెల్ కమిటీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 7 (నమస్తే ఉదయం) ఈ ఏడాది భౌతిక శాస్త్రంలో ముగ్గురికి నోబెల్ వరించింది. ఎలక్ట్రిక్ సర్క్యూట్‌లో మాక్రోస్కోపిక్ క్వాంటం మెకానికల్ టన్నెలింగ్, ఎనర్జీ క్వాంటైజేషన్ ఆవిష్కరణకు శాస్త్రవేత్తలు జాన్ క్లార్క్, మైఖేల్ డెవోరెట్, జాన్ మార్టినిస్‌లకు 2025 భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి వచ్చినట్లు మంగళవారం నోబెల్ కమిటి తెలిపింది. జాన్‌క్లార్క్, మిచెల్‌హెచ్.డివోరెట్, జాన్.ఎం మార్టిన్స్‌లు ముగ్గురు ఈ అవార్డును సంయుక్తంగా గెలుచుకున్నారు. నోబెల్ భౌతిక శాస్త్ర బహుమతిని రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రదానం చేస్తుంది. బహుమతి గెలుచుకున్న ముగ్గురికి మొత్తం 11 మిలియన్ స్వీడిష్ కిరీటాల బహుమతి రానుంది. ఈ మొత్తాన్ని వాళ్లు ముగ్గురు పంచుకోనున్నారు. ఇప్పటికే తొలి నోబెల్ బహుమతి వైద్య రంగంలో ముగ్గురు వైద్యులకు సంయుక్తంగా లభించింది. మిగిలిన విభాగాల్లో నోబెల్ బహుమతుల విజేతల పేర్లను అక్టోబర్ 13వ తేదీ వరకు ప్రకటించనున్నారు.ప్రముఖ వ్యాపారవేత్త, శాస్త్రవేత్త ఆల్ఫ్రెడ్ నోబెల్ మరణం తరువాత ఈ నోబెల్ బహుమతులు అందజేస్తున్నారు. ఆల్ఫ్రెడ్ నోబెల్ తన సంపదలో ఎక్కువ భాగాన్ని వివిధ రంగాలలో బహుమతులను అందజేయడానికి వీలునామా రాశారు. 1895 నాటి ఆయన వీలునామా ప్రకారం.. గత ఏడాదిలో, మానవాళికి గొప్ప ప్రయోజనం చేకూర్చిన వారికి బహుమతులు ప్రదానం చేయాలని ఆయన నిర్దేశిరచారు. ప్రతి ఏడాది డిసెంబర్ 10న నోబెల్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఆ రోజు ఆల్ఫ్రెడ్ నోబెల్ వర్ధంతి. ఈ రోజున నోబెల్ బహుమతులు గ్రహీతలకు ప్రదానం చేస్తారు. మొదటి నోబెల్ బహుమతులు 1901లో ప్రదానం చేశారు. నాటి నుంచి ఏటా అందజేస్తున్నారు. అప్పటి నుంచి కొన్ని సార్లు నోబెల్ బహుమతులు ఇవ్వని సందర్భాలు కూడా ఉన్నాయి. మొదటి ప్రపంచ యుద్ధం 1914 నుంచి 1918 వరకు కొనసాగింది. రెండవ ప్రపంచ యుద్ధం 1939 నుంచి 1945 వరకు కొనసాగిన సమయంలో నోబెల్ బహుమతులు ఇవ్వలేదు.

## తుమ్మిడిహట్టిపై రెండు ప్రత్యామ్నాయాలు

### ఎన్డీఎస్ఏ నివేదిక ప్రకారమే కాళేశ్వరం మరమ్మత్తులు

### అధికారులతో సమీక్షించిన మంత్రి ఉత్తమ్

హైదరాబాద్, అక్టోబర్ 7 (నమస్తే ఉదయం)



ఎన్డీఎస్ఏ నివేదిక ప్రకారమే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల మరమ్మ తులు చేపడతాం అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.. డిజైన్లు రూపొందించేందుకు జాతీయ నైపుణ్య సంస్థల కోసం నోటిఫికేషన్ ఇచ్చాం అని అన్నారు. శాస్త్రీయ పద్ధతిలో పారదర్శకంగా మరమ్మతులు చేపడతాం అన్నారు. తుమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, ఇంజినీర్లతో మంత్రి సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తుమ్మిడిహట్టి విషయంలో రెండు ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. కాలువల విషయంలో ఈనెల 22 లోపు నిర్ణయం తీసుకుంటామన్నారు. మైలారం ద్వారా సుందిళ్లకు ఒక కాలువ ప్రతిపాదన, నేరుగా ఎల్లంపల్లికి నీటి తరలింపు ఇంకో ప్రతిపాదన ఉంది. వ్యయం, హైడ్రాలిక్, ఇంధనం, అన్నీ పరిశీలించి నిర్ణయం తీసుకుంటాం అన్నారు. రెండు ప్రతిపాదనలపై ఇంజినీర్లు 2 వారాల్లోపు నివేదిక ఇవ్వాలని కోరాం. 2027 డిసెంబర్ నాటికి ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తి చేయాలన్నది మా లక్ష్యం. వర్షాలు తగ్గిన వెంటనే పనులు ప్రారంభిస్తాం. డిండి ఎత్తిపోతలపై అధికారులు 3 రోజుల్లోగా నివేదిక అందించాలి' అని ఉత్తమ్ అన్నారు.



## హైకోర్టు తీర్పుకు లోబడే గ్రూప్-1 నియామకాలు

మొదటి పేజీ తరువాయి...

అభ్యర్థుల తరఫు న్యాయవాది అభ్యంతరం తెలిపారు. వాదనల అనంతరం.. స్టే ఇచ్చేందుకు ధర్మాసనం నిరాకరించింది. ఈ కేసుకు సంబంధించిన ప్రధాన పిటిషన్లన్నీ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో ఈనెల 15న విచారణకు రానున్న నేపథ్యంలో జోక్యం చేసుకోవడానికి నిరాకరిస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది. ఈలోగా చేపట్టిన నియామకాలన్నీ.. రిట్ అప్పీల్స్‌పై ఇచ్చే ఫలితానికి లోబడి ఉంటాయని, హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పాటించాలని సుప్రీంకోర్టు సూచించింది. అవకాశం ఉన్నంత త్వరగా పిటిషన్లపై విచారణ ముగించి తగిన ఆదేశాలు ఇవ్వాలని ధర్మాసనం సూచించింది. ఈ కేసుకు ప్రాధాన్యత ఇచ్చి విచారణ పూర్తి చేయాలని సూచిస్తూ.. సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై విచారణను ధర్మాసనం ముగించింది.

## తెలంగాణ టీడీపీ నేతలతో చంద్రబాబు కీలక సమావేశం

మొదటి పేజీ తరువాయి...

సమావేశంలో ప్రధానంగా తెలంగాణ టీడీపీకి కొత్త అధ్యక్షుడిని నియమించడం, రాష్ట్ర, మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేయడం వంటి సంస్థాగత అంశాలపై చర్చించారు. ఇప్పటికే మండల అధ్యక్షుల నియామకానికి సంబంధించిన కసరత్తు పూర్తయిందని, దానిని వెంటనే పూర్తి చేయాలని నేతలు అభిప్రాయపడ్డారు.

ఈ సందర్భంగా, తెలంగాణలో పార్టీకి 1.78 లక్షల సభ్యత్వ నమోదు పూర్తయినట్లు నేతలు చంద్రబాబుకు వివరించారు. గ్రామ స్థాయి నుంచి కార్యకర్తలు ఉత్సాహంగా ఉన్నారని, సరైన నాయకత్వం అందిస్తే పార్టీని మళ్లీ క్రియాశీలంగా మార్చవచ్చని వారు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడి నియామకం ఆలస్యమైతే, తాత్కాలికంగా ముఖ్య నేతలతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని కూడా వారు సూచించారు. నేతల అభిప్రాయాలను పూర్తిగా విన్న చంద్రబాబు, పార్టీ బలోపేతంలో భాగంగా రెండు మూడు రోజుల్లో 638 మండల కమిటీలు, డివిజన్ కమిటీల నియామకం పూర్తి చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. వీలైనంత త్వరగా కమిటీల నియామకం పూర్తి చేసి, పార్టీ కార్యకలాపాలను ముమ్మరం చేయాలని దిశానిర్దేశం చేశారు. పార్టీని సమర్థవంతంగా నడిపించగల నాయకుడికే రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తామని ఆయన స్పష్టమైన సందేశం ఇచ్చారు. సుదీర్ఘ విరామం తర్వాత తెలంగాణ నేతలతో చంద్రబాబు సమావేశం కావడం పార్టీ వర్గాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

ఈ సమావేశంలో పార్టీ నేతలు బక్కని నర్సింహులు, అరవింద్ కుమార్ గౌడ్, కంభంపాటి రామ్మోహన్, నన్నూరి నర్సిరెడ్డి, బంటు వెంకటేశ్వర్లు, నందమూరి సుహాసిని, అశోక్ గౌడ్, జోత్స్న, వాసిరెడ్డి రామనాథం, పొగాకు జైరామ్ తో పాటు పలువురు హాజరయ్యారు.



## జలమండలిలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

ఖైరతాబాద్, అక్టోబర్ 7(నమస్తే ఉదయం) జలమండలిలో వాల్మీకి మహర్షి జయంతి నిర్వహించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎండీ అశోక్ రెడ్డి, ఈడీ మయాంక్ మిట్టల్, ఉన్నతాధికారులు హాజరై వాల్మీకి చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్లు సుదర్శన్, శ్రీధర్, పర్సనల్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, డైరెక్టర్ ఆపరేషన్స్-1 వినోద్ భార్గవ, సీజీఎంలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై మినిస్టర్ పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలను

### ఖండించిన క్రైస్తవ సంఘాల నాయకులు

హైదరాబాద్, అక్టోబరు 7(నమస్తే ఉదయం) : మంత్రుల మధ్య సంభాషణలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ రావు గురించి మరో మంత్రి పొన్నం ప్రభాకర్ "దున్నపోతు" వంటి అవమానకర పదజాలం వాడటం బాధాకరమని, తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గోనె సోలోమన్ రాజ్, అధ్యక్షులు బిషప్ కె తిమోతి లు అన్నారు. ప్రజాస్వామ్యంలో పదవిలో ఉన్న మంత్రులు మర్యాద, భాష, వ్యవహార శైలి విషయంలో ఆదర్శంగా ఉండాలన్నారు. ఈ వ్యాఖ్యలు కేవలం వ్యక్తిగత దూషణ కాదని, దళిత గౌరవానికి అవమానం అన్నారు. దున్నపోతు' అన్న పదం దళితుల పట్ల తరతరాలుగా వాడిన హీనభావనను ప్రతిబింబిస్తుందన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు ఒక దళిత మంత్రిపై రావడం రాష్ట్ర రాజకీయ సంస్కృతికి మచ్చలాంటిదన్నారు. దళిత మంత్రిని అవమానించడం దళిత సమాజాన్ని మొత్తం అవమానించినట్టే అన్నారు. తెలంగాణలో సమానత్వం, సామాజిక న్యాయం సాధించాలనుకున్న కాంగ్రెస్ విలువలకు ఇది విరుద్ధం అని గుర్తు చేశారు. దళిత గౌరవం పట్ల ప్రభుత్వం అచంచలంగా ఉందని స్పష్టంగా ప్రకటించాలన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కోరారు. కేవలం సోషల్ మీడియా వివరణతో కాదు %-% దళిత సమాజం ముందు స్పష్టమైన పశ్చాత్తాపం వ్యక్తం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దళితులను గౌరవించే, ఆత్మగౌరవాన్ని కాపాడే వాతావరణం కల్పించాలన్నారు. లేనట్లయితే రాష్ట్రవ్యాప్తంగా ఈ అవమానానికి వ్యతిరేకంగా క్రైస్తవ సామూహిక ఆందోళనలు చేపడతామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు ఈ విషయాన్ని పరిశీలించి, దళితులకు న్యాయం చేయాలన్నారు. తక్షణం ఈ ఘటనపై వివరణ తీసుకొని చర్యలు చేపట్టాలని కోరారు.

# భారీ వర్షానికి నీట మునిగిన కాటేదాన్ విద్యుత్ సబ్ స్టేషన్

**నాలా కబ్జాతో తరచుగా నీటిలో మునుగుతున్న విద్యుత్ సబ్ స్టేషన్**

**విద్యుత్ సరఫరాలో అంతరాయం**

**నీట మునిగిన విద్యుత్ సబ్ స్టేషన్ సందర్శించిన విద్యుత్ డైరెక్టర్ నరసింహులు**

**నాలా కబ్జాపై హైడ్రాక్ ఫిర్యాదు చేసిన విద్యుత్ శాఖ అధికారులు**

**నాలా కబ్జాను తొలగించాలి: ఎస్ ఈ రామ్మోహన్**

రాజేంద్రనగర్, అక్టోబరు 7 (నమస్తే ఉదయం): సోమ వారం అర్ధరాత్రి రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి, కాటేదాన్ ప్రాంతాలలో వర్షం దంచి కొట్టింది. భారీ వర్షానికి శివరాంపల్లి ఊర చెరువు క్రింది భాగంలో ఉన్న రోడ్డు పై వరద నీరు నిలచి చెరువు ను తలపించింది. మం గళవారం ఉదయం వరకు రోడ్డుపై వరద నీరు ఉండటంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగాయి. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడానికి, ఉద్యోగులు డ్యూటీలకు వెళ్లడానికి ఇబ్బందులు పడ్డారు. ఊర చెరవు, చెరువు ఎఫ్ టీ ఎల్, బఫర్ జోన్, చెరువుకు పై నుంచి ఉన్న కాలువ కబ్జా కావడంతోనే ఈ దుస్థితి నెలకొందని స్థానికులు వాపో యారు. హైడ్రా అధికారులు విచారణ చేసి భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు రాకుండ చూడాలని కోరారు. మంగళవారం ఉదయం హైడ్రా సిబ్బంది రోడుపై నిలచిన వరద నీరు వెళ్లడానికి పనులు చేయడంతో సమస్యకు పరిష్కారం లభించింది



వర్షపు నీటికి మునిగిన కాటేదాన్ విద్యుత్ సబ్ స్టేషన్ ను పరిశీలిస్తున్న టీజీ ఎస్పీ డీసీఎల్ డైరెక్టర్ నరసింహులు, ఎస్ ఈ శ్రీరామ్మోహన్

**నీటి తో మునిగిపోయిన కాటేదాన్ విద్యుత్ సబ్ స్టేషన్ :**

లో తట్టు ప్రాంతంలో ఉన్న కాటేదాన్ విద్యుత్ సబ్ స్టేషన్ సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి నీట మునిగింది. దీంతో సబ్ స్టేషన్ పరిధిలో కరెంటు సరఫరాలో అంతరాయం ఏర్పడింది. రాత్రి నుంచి స్థానిక ప్రజలకు కరెంటు లేకపోవడంతో నానా ఇబ్బందులు పడ్డారు. హైడ్రా సిబ్బంది యంత్రాల ద్వారా విద్యుత్ సబ్ స్టేషన్ లో నిలిచిన నీటిని తొలగించడానికి పనులు చేపట్టారు. నీట మునిగిన విద్యుత్ సబ్ స్టేషన్ ను విద్యుత్ శాఖ డైరెక్టర్ నర్సింహులు పరిశీలించారు. సమస్యకు శాశ్వత పరిష్కారం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

**నాలా కబ్జా తోనే సబ్ స్టేషన్ లోకి వరద నీరు వస్తుంది : గగన్ పహాడ్ విద్యుత్ సబ్ డివిజన్ విద్యుత్ ఏడీఈ ఈశ్వర ప్రసాద్**

కాటేదాన్ విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో ఉన్న నాలా ను కబ్జా చేయడం వల్లే సబ్ స్టేషన్ లోకి వరద నీరు వస్తుంది. దీంతో సబ్ స్టేషన్ లోని రూ. 15 లక్షల విలువైన పరికరాలు పాడయ్యాయి. వర్షం పడినప్పుడల్లా ఇదే పరిస్థితి నెలకొంటుంది. నాలా కబ్జాను తొలగిస్తే సమస్యకు పరిష్కారం చూపవచ్చు. హైడ్రా అధికారులకు కూడా ఫిర్యాదు చేశాం. మంగళవారం ఉ దయం 11 గుటల వరకు హైడ్రా సిబ్బంది యంత్రాల ద్వారా నీటిని తోడటంతో నీరంత పోయింది. ఆ తర్వాతనే కరెంటు సరఫరాను పునరుద్దరించాం. కాటేదాన్ విద్యుత్ సబ్ స్టేషన్ ను విద్యుత్ శాఖ డైరెక్టర్ (ఆపరేషన్) నరసింహులు, చీఫ్ ఇంజనీర్ పాండ్యానాయక్ ఎస్ఈ శ్రీరామ్మోహన్, డీఈలు రత్నాకర్రావు, భాస్కర్ రావు లు సందర్శించారు.


వర్షపు నీటికి మునిగిన కాటేదాన్ విద్యుత్తు సబ్ స్టేషన్


మున్సిపాలిటీ వాహనాలను తనిఖీ చేస్తున్న ఆర్టిఓ, అదనపు కలెక్టర్

## కండిషన్‌లో ఉన్న వాహనాలనే వినియోగించాలి: అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 07(నమస్తే ఉదయం): జనగామ మున్సిపాలిటీ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సందర్శించి పారిశుద్ధ్య వాహనాల పనితీరును పరిశీలించారు.వాహనాలను వాటి వినియోగాన్ని సెక్షన్ల వారీగా నిర్వహణ పనులను పరిశీలించారు.ప్రస్తుత వాహనాల కండిషన్ ఎలావుందీ, వాటి నిర్వహణకు చేస్తున్న ఖర్చు ను అడిగితెలుసుకున్నారు. మున్సిపాలిటీ లో ప్రస్తుతం 22 వాహనాలతో కార్యకలాపాలునిర్వహిస్తున్నామని, ఇంకనూ 3 ట్రాక్టర్లు, 5 ఆటో ట్రాలీ లు ఉంటే ప్రజలకు మెరుగైన సేవలుఅందించగలుగుతామని, మున్సిపల్ కమిషనర్ అదనపు కలెక్టర్ దృష్టికి తేగా ప్రస్తుతం పనిచేస్తున్న వాహనాల కండిషన్ పై ముందుగా నివేదిక ఇవ్వాలని అదనపు కలెక్టర్ రవాణా శాఖ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, ఆర్టిఓ శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


మహాకవి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి వందన సమర్పణ చేసిన కమిషనర్ వసంత

## రామాయణ మహాకావ్యం గొప్ప గ్రంథముగా వెలుగొందుతోంది

**కమిషనర్ వసంత**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (జవహర్ నగర్ కార్పొరేషన్) అక్టోబర్ 07 (నమస్తే ఉదయం):రామాయణ మహాకావ్యం గొప్ప గ్రంథముగా వెలుగొందుతోందని జవహర్ నగర్ కార్పొరేషన్ కమిషనర్ వసంత అన్నారు. మంగళవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో కమిషనర్ ఎన్ వసంత ఆధ్వర్యంలో వాల్మీకి జయంతిని పురస్కరించుకొని వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రామాయణ మహాకావ్యం గొప్ప గ్రంథముగా వెలుగొందుతోందని అన్నారు. వాల్మీకి నిత్యం దారిదోపిడి చేస్తూ జీవనం సాగించేవాడని చరిత్ర చెబుతోందని చెప్పారు. ఒకరోజు దారి వెంట మూనూలు నడుచుకుంటూ వెళ్తుండగా వారి వద్ద ఉన్న జూలాలను గుంజుకున్నాడు. అందులో ఒక ముని మాట్లాడుతూ నాయనా నువ్వు చేసిన పాపములలో నీ భార్య బిడ్డలకు సంబంధం ఉందేమో అడిగి రమ్మన్నాట్లు వాల్మీకితో చెప్పారు అన్నారు. నీవు తిరిగి వచ్చేవరకు ఇక్కడే ఉంటామని మునులు చెప్పడంతో వాల్మీకి తన ఇంటికి వెళ్లి మునూలు చెప్పినట్టుగా నేను చేస్తున్న పాపంలో మీకు ఉంటుందా అని భార్యను అడగగా నాకు నా బిడ్డలకు ఎలాంటి సంబంధం లేదని బదులు ఇచ్చినట్లు వ్యక్తపరిచారు. వాల్మీకి తిరిగి మూల వద్దకు చేరుకొని తన చేస్తున్నది తప్పని తెలుసుకొని భార్యాబిడ్డలను వదిలిన వాల్మీకి రామాయణం అనే మహా గ్రంధాన్ని రాశాడని తెలిపారు. రామాయణంలో మానవుల యొక్క ధర్మాలను చక్కగా వివరించారని గుర్తు చేశారు. రామాయణంలో మంచి చెడుల గురించి ఆధునిక సమాజంలో అందరికీ ఉపయోగపడేలా ఒక గొప్ప కావ్యాన్ని అందించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డి ఈ మాధవాచారి, వెంకటేశం, జూనియర్ అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్, అకౌంటెంట్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తిరుమల వెంకన్నను దర్శించుకున్న కొత్తకోట మండల నాయకులు

కొత్తకోట, అక్టోబర్ 7(నమస్తే ఉదయం) తిరుమల తిరుపతి ఏడుకొండల వెంకటేశ్వర స్వామి స్వామి వారిని ఏడవ తేదీన ఆనవాయితీ ప్రకారం కొత్తకోట మండలం నాయకులు దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో వనపర్తి జిల్లా సీనియర్ నాయకులు మూల మళ్ళ భీమ్ రెడ్డి,కొండా రామేశ్వర్ రెడ్డి, గంగు మాధవ్ రెడ్డి, బిజ్జల రవీందర్ రెడ్డి, శ్రీ ప్రవీణ్ రెడ్డి, మేఘ రెడ్డి తదితరులు ఉన్నారు



స్థానిక సంస్థల ఎన్నికల మొదటి ర్యాన్డమైజేషన్ పక్రియలో జిల్లా కలెక్టర్ ఇతర అధికారులు



## ఎంపిటిసి, జడ్పీటీసి ఎన్నికలకు మొదటి ర్యాన్డమైజేషన్ ప్రక్రియ పూర్తి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ (నమస్తే ఉదయం): జిల్లాలో 12 మండలాల లోని 12 జడ్పీటీసీ స్థానాలకు, 134 ఎంపీటీసీ ఎన్నికల సిబ్బంది ఎంపిక సందర్భంగా మొదటి ర్యాన్డమైజేషన్ ప్రక్రియను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ నిర్వహించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఎంపిటిసి, జడ్పీటీసి ఎన్నికల నిర్వహణకు మొదటి ర్యాన్డమైజేషన్ ప్రక్రియను సంబంధిత జడ్పి అధికారులు, ఎన్నికల నోడల్ అధికారులతో సమీక్షించారు. ఎన్నికల నిర్వహణకు గాను పి.ఓ.లుగా 940, ఏ.పి.ఓ.లుగా 940, పోలింగ్ అధికారులుగా 2373 మందిని ఎంపిక చేశారు.ఎంపిక చేసిన ఎన్నికల అధికారులకు ఎన్నికల నిర్వహణ పై మండల కేంద్రాలలో ఈ నెల 10 వ తేదీన శిక్షణ ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పి సిఈఓ మాధురీ షా, డిప్యుటీ సిఈఓ సరిత, డిపిఓ స్వరూప, డిఎల్పిఓ వెంకటరెడ్డి, ఈడీఎం గౌతమ్, మాస్టర్ ట్రైనీ రామరాజు తదితరులు పాల్గొన్నారు.


భారత ప్రధాన న్యాయమూర్తి పై దాడి నిరసిస్తూ,ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలియజేస్తున్న నాయకులు

## జనగామ జిల్లా లో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 07 ( నమస్తే ఉదయం): భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ పై జరిగిన దాడిని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండించారు. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ కి మద్దతుగా జనగామ చౌరస్తాలోని భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చీఫ్ జస్టిస్ గవాయ్ పై జరిగిన దాడి రాజ్యాంగం పై జరిగిన దాడిగా భావిస్తున్నామని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘ నాయకులు శంకరయ్య, జి. కనకయ్య, ఎమ్.రాఘవులు, ఎస్ సత్తయ్య, జి.యాదయ్య, యాదగిరి, హరిలాల్, లాల్మాన్, బికోజీ, వాసు నాయక్, బి. రవీందర్, శ్రీనివాస్, కృష్ణ, రత్నాకర్, వెంకటయ్య, బి. రవీందర్ తో పాటు ఈ నిరసనకు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్ అవిలయ్య, యాదద్రి జోన్ కోఆర్డినేటర్ జేరిపోతుల ఉపేందర్ జిల్లా అధ్యక్షుడు కన్నరపు శివశంకర్ పాల్గొని సంఘీభావం తెలిపారు.





## ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరాలను సందర్శించిన ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎం. హృదయ రాజు

**మూఢనమ్మకాలు పారద్రోలాలి: ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎం. హృదయ రాజు**

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 7 (నమస్తే ఉదయం) ప్రభుత్వ జూనియర్ కళాశాల కో- ఎడ్యుకేషన్ గద్వాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 1,2 శీతాకాల శిబిరాలను ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎం హృదయ రాజు మంగళవారం సందర్శించారు. హరితహారం లో భాగంగా మొక్కలు నాటారు. వాలంటీర్లను ఉద్దేశించి ఈ సందర్భంగా మాట్లాడుతూ ...గ్రామ ప్రజల్లో మూఢనమ్మకాలు ఎక్కువగా ఉంటాయని వాటిని పారద్రోలాలని అక్షరాస్యత పెంచుటకు చైతన్యవంతం చేయాలని గ్రామ వాలంటీర్ గా గ్రామాలలోని ప్రజల యొక్క స్థితిగతులు తెలుసుకోవాలని బాల్యవివాహాలు చేసుకోరాదని వాటి వల్ల అమ్మాయిలకు చాలా శారీరకంగా ఇబ్బందులు ఎదురవుతాయని గ్రామ ప్రజలకు తెలియజేయాలని కోరినారు. ఈ శిబిరాలలో పాల్గొనే వాలంటీర్లకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వీరన్న , ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ బోరవెల్లి పవన్ కుమార్ ,వీరేశం వాలంటీర్లు పాల్గొన్నారు.

## వాల్మీకిని ఆదర్శంగా తీసుకోవాలి

గద్వాల జిల్లా ప్రతినిధి(గట్టు), అక్టోబర్ 7(నమస్తే ఉదయం) ప్రతి ఒక్కరూ వాల్మీ కి మహర్షిని ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, నాయకురాలు డికే స్నిగ్ధారెడ్డి అన్నారు. వాల్మీకి జయంతి సందర్భంగా మంగళవారం ధరూర్ మండలంలో ద్యాగదొడ్డి, ఉప్పేర్, మన్నాపురం, తదితర గ్రామాలలో ఆయన విగ్రహానికి బీజేపీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. రామాయణాన్ని రచించి వాల్మీకి మహర్షి అయ్యాడని ఆయన చూపిన బాటలో ప్రతీ ఒక్కరు నడవాలని వారు కోరారు. అనంతరం ద్యాగదొడ్డి గ్రామంలో వాల్మీకి జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, కోశాధికారి మీర్జాపురం రామచంద్రా రెడ్డి, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు మీర్జాపురం వెంకరేశ్వర రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్, దరూర్ మండల అధ్యక్షుడు తిమ్మా రెడ్డి, గద్వాల మండల అధ్యక్షుడు శ్రీనివాసులు,బిజెపి సీనియర్ నాయకులు సంజీవ్ భరద్వాజ్, రఘు గౌడ్ ,యువ రాజ్ తదితరులు ఉన్నారు..



## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

**మహాకావ్య సృష్టికర్త వాల్మీకి**

కేటిదొడ్డి, అక్టోబర్ 7(నమస్తే ఉదయం)శ్రీమద్రామాయణ మహాకావ్య సృష్టికర్త మహర్షీ వాల్మీకి అని, ఒక సామాన్య వ్యక్తిగా పుట్టిన బోయవాడు.. అడవిలో పెరిగి సప్తఋషు ల బోధనల ద్వారా మహర్షీగా మారాడని గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కురువ హనుమంతు, వాల్మీకి సంఘం కేటిదొడ్డి మండలాధ్యక్షుడు టీచర్ గోవింద్ అన్నారు. మహర్షీ వాల్మీకి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. వాల్మీకి సంఘం మండలాధ్యక్షుడు టీచర్ గోవింద్ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెట్ యార్డ్ చైర్మన్ కుర్వ హనుమంతు, పార్టీ మండల అధ్యక్షుడు ఉరుకుంద హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్కారవంతమైన సమాజ నిర్మాణానికి రామాయణ మహాకావ్యం బాటలు వేస్తుందని, ఇంతటి మహోన్నత గ్రంథాన్ని అందిం చిన వాల్మీకిని ప్రతీఒక్కరు స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి నాయకులు కొండన్న, యుగేందర్, తాయప్ప, తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్ట్ సి.జె.ఐ. బి.ఆర్.గవాయ్‌పై దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

**తెలంగాణ ఉద్యమకారుడు జే డేవిడ్ రాజ్**



కొత్తకోట. అక్టోబర్ 7 (నమస్తే ఉదయం) దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పైనే దాడి జరిగితే - ఇక దేశంలోని అణగారిన వర్గాల ప్రజలకు రక్షణ ఎక్కడ ఉంటుందని ఈ సంఘటన పట్ల తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ ఉ ద్యమకారుడుజె. డేవిడ్ రాజ్ అన్నారు. కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో డేవిడ్ రాజ్ మాట్లాడుతూ సుప్రీంకోర్టులో ఓ కేసు నిమిత్తమై విచారణ జరుపుతున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై భాద్యత గల అడ్వకేట్ తన వృత్తి కే కలంఖం కలిగేలా అనూహ్యంగా సనాతన ధర్మాన్ని కించపరుస్తున్నావంటూ చెప్పు చూపిస్తూ విసరడానికి ప్రయత్నించడం హేయమైన చర్య అని చెప్పారు. దాడికి పాల్పడిన వ్యక్తి తన సనాతన ధర్మం పై జస్టిస్ గవాయ్ ఏదైనా ఇబ్బంది కలిగించివుంటే చట్టప్రకారంగా కోర్టులోనే పిటిషన్ వేసి పోరాడాలే కానీ ఇలా మూర□ంగా తన సనాతన బుద్ధి తో చట్టాలను తుంగలో తొక్కుతూ,దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై ఈ విధంగా దాడికి పూనుకోవడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. భారత న్యాయవ్యవస్థకే అవమానం అని,సుప్రీంకోర్టులో ఇంత జరిగినా మిగతా కేసు విషయంపై మీ వాదనలు వినిపించండి అంటూ లాయర్ల ను సూచిస్తూ ఇలాంటివి నాపై ఏమాత్రం ప్రభావితం చేయవని చెప్పడం అంటే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ కి చట్టం పట్ల,విధి నిర్వహణ పై గొప్ప నిబద్ధత ఉంది అని అన్నారు. ఇలాంటి సంఘటనలు మరోసారి పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే దాడికి పాల్పడిన వ్యక్తి ని కఠినంగా శిక్షించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు.

# రాజేంద్రనగర్ సర్కిల్‌లో అభివృద్ధి పనుల కోసం రూ. 10 కోట్లు మంజూరు

బుద్వేల్, అక్టోబరు 7 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ సమగ్ర అభివృద్ధి కోసం మ ఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని కలసి రూ.50 కోట్లను మంజూరు చేయాలని కోరగా, తక్షణ అభివృ ద్ధి కోసం రూ.10 కోట్లను మంజూరు చేయించారని, మరో రూ.20 కోట్లు దశలవారిగా ఇస్తానని చెప్పడం జరిగిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ తెలిపారు. మంగళవారం రాజేం ద్రనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. ఇటీవల కురిసిన వర్షాలకు చాలా రోడ్లు పాడైనాయని, నూతనంగా వెలసిన కాలనీలలో రోడ్డ సౌకర్యాలు లేవని, సర్కిల్ పరిధిలో మౌళిక సదుపాయాల కల్పన కోసం ముఖ్యమంత్రిని కలిసి విన్నవించుకోగా రాజేంద్రనగర్ సర్కిల్ కు రూ.30 కోట్లను మంజూరు చేయాలని గ్రేటర్ కమిషనర్ ఆర్ వీ కర్ణన్ కు సూచించారన్నారు. ముందుగా మంజూరైన రూ. 10 కోట్లతో మైలార్దేవుపల్లి, రాజేంద్రనగర్, అత్తాపూర్ డివిజన్ల లో పనులు చేయించడం జరుగుతుందన్నారు. రెండో విడత, మూడో విడతలలో రూ.10 కోట్ల చొప్పున విడుదల చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. నిధులు మంజూరు చేయించిన ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి తో పాటు గ్రేటర్ కమిషనర్ ఆర్ వీ కర్ణన్, దక్షిణ మండలం జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పనులు నాణ్యతగా జరిగేటట్లు, ఎలాంటి ఆలస్యం లేకుండ పనులు జరిగేటట్లు చూడాలన్నారు.


వివరాలను వెల్లడిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

**హనుమాన్ నగర్ వాసులకు 100 గజాల చొప్పున ఇండ్ల పట్టాలు ఇప్పిస్తా : ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ :**

నలభై సంవత్సరాలుగా హనుమాన్ నగర్ లో నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్న ప్రజలకు ఒక్కొక్కరికి 100 గజాల చొప్పున ఇంటీ పట్టాలు ప్పించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడటం జరిగిందన్నారు. హనుమాన్ నగర్ లో ఎన్ని ఇండ్లు ఉన్నాయి.. ఒకే ఇంట్లో ఎందరు అన్నదమ్ములు ఉంటున్నారు అనే వివరాలను తీసుకుంటున్నారన్నారు. ఆ వివరాలు రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి ఒక్కొక్క కుటుంబానికి 100 గజాల చొప్పున ఇప్పిస్థానన్నారు. హనుమాన్ నగర్ ప్రజలు ఎవరు అధైర్య పడవద్దన్నారు.

**రాజేంద్రనగర్ నుంచి బుద్వేల్ వరకు పాత రోడ్డు పునరుద్ధరణ :**

రాజేంద్రనగర్ శాంతినగర్ మీదుగా బుద్వేల్ వరకు ఉన్న పాత రోడ్డును పునరుద్ధరించడాని ప్రతి ప్రాధనలు సిద్ధం చేయాలని రాజేంద్రనగర్ ఈఈ నరేందర్ గౌడ్ ను కోరానని తెలిపారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెస్ అల్దాస్ జానయ్య తో కూడా ఈ విషయమై మాట్లాడటం జరిగిందన్నారు. ఆ రోడ్డు పూర్తయితే బుద్వేల్ కు కాలినడకన కూడా వెల్లడానికి సులభం అవుతుందన్నారు.


వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీటిని పరిశీలిస్తున్న మాజీ చైర్ పర్సన్ ఉల్లి పావని జంగయ్య యాదవ్

## వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీటిని నివారించాలి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఘట్కేసర్ మున్సిపల్ ) అక్టోబర్ 07 (నమస్తే ఉదయం:- వృధాగా పోతున్న మిషన్ భగీరథ మంచినీటిని నివారించాలని ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అన్నారు. మంగళవారం ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ప్రధాన రహదారిపై వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీటిని పరిశీలించిన మాజీ చైర్ పర్సన్ పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ మంచినీటిని వృధా చేయకుండా ప్రతి ఒక్కరు సక్రమంగా నీటిని వినియోగించుకోవాలని అన్నారు. ప్రధాన రహదారిపై మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి నీరు వృధాగా పోతుందని స్థానికుల ద్వారా విషయం తెలిసిందన్నారు. సంబంధిత మున్సిపల్ అధికారులతో మాట్లాడి వెంటనే చేపట్టాలని సూచించారు. స్పందించిన మున్సిపల్ అధికారులు మిషన్ భగీరథ నీటిని పోకుండా మరమ్మతులు చేపడతామని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కడుపుల్ల మల్లేష్, డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు, మాజీ వార్డు సభ్యులు వెంకటనారాయణ, ఉపాధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, నాయకులు సత్తిరెడ్డి, ఆంజనేయులు, వర్క్ ఇన్స్పెక్టర్ రాకేష్ మిషన్ భగీరథ ఏఈ, %ఎ=ణజ% అధికారులతో పాటు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు


రక్తదానం చేస్తున్న పోలీసులతోపాటు కిమ్స్ హాస్పిటల్ సిబ్బంది తో కమాండెంట్...

## రక్తదానంతో ప్రాణాలను కాపాడవచ్చు కమాండెంట్ రామకృష్ణ

శేరిలింగంపల్లి , అక్టోబర్ 7, (నమస్తే ఉదయం) రక్తదానం చేయడం వలన ప్రాణాపాయ స్థితిలో ఉన్న మరో ప్రాణాన్ని కాపాడ వచ్చని కొండాపూర్ 8వ బెటాలియన్ కమాండెంట్ ఎం. రామకృష్ణ అన్నారు. రోడ్డు ప్రమాదల జరిగినప్పుడు సరైన సమయం బాధితులకు రక్తం అందక ప్రాణాలు పోతున్నాయని ఆవేదనవ్యక్తి చేశారు. రక్తదానంపై ఉన్న అపోహలను ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు తొలగించి ప్రజలను చైతన్య పరచాలని సూచించారు. కొండాపూర్ 8వ బెటాలియన్ లో ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. దాతలు ఇచ్చిన రక్తాన్ని నిమ్స్ హాస్పటల్ అందించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ అన్ని దానల కన్నా రక్త దానం గొప్పది అని అన్నారు. రక్త దానం చేయడం వల్ల వ్యక్తి విలువైన ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. రక్త దానం చేసిన పోలీసు అధికారులకు సిబ్బందికి కమాండెంట్ సర్టిఫికెట్ అందచేసి అభినదించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమాండెంట్లు నాగభూషణం, రవిచంద్ర, ఎం రహేమాన్, డీ సత్యనారాయణ ఎం. పార్థసారది రెడ్డి, ఎస్. రాంబాబు యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్యోతిబాపులే నిమ్స్ హాస్పటల్ మెడికల్ సిబ్బంది అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## 9న వ్యవసాయ వర్శిటీ, వెస్ట్రన్ సిడ్నీ వర్శిటీలు సంయుక్తంగా నిర్వహిస్తున్న డ్యూయల్ డిగ్రీ కోర్సులతో పాటు ఎన్ ఆర్ ఐ కోటా సీట్లకు కౌన్సిలింగ్

బుద్వేల్, అక్టోబరు 7 (నమస్తే ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వెస్టన్ సిడ్నీ విశ్వవిద్యాలయం లు సంయుక్తంగా నిర్వహిస్తున్న బీఎస్సీ (హానర్స్) హానర్స్ డ్యూయల్ డిగ్రీ కోర్సులకు ఈ నెల 9వ తేదీన ఉదయం 10 గంటలకు వాక్ ఇన్ కౌన్సిలింగ్ ఉం టుందని రిజిస్ట్రార్ డాక్టర్ జీఈసీహెచ్ విద్యాసాగర్ ఓ ప్రకటనలో తెలిపారు. అదే రోజు మద్యాహ్నం 2 గంటలకు ఎన్ ఆర్ ఐ కోటా ద్వారా బీఎస్సీ (హానర్స్ ) అగ్రికల్చర్, బీటెక్ (ఫుడ్ టెక్నాలజీ), బీటెక్ (అగ్రికల్చరల్ ఇంజనీరింగ్), బీఎస్సీ (హానర్స్) కమ్యూనిటీ సైన్స్ కోర్సులో సీట్ల భర్తీకి వాక్ ఇన్ కౌన్సిలింగ్ జరుగుతుందన్నారు. ఈ రెండు కౌన్సిలింగ్ లు రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ విభాగ కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, వెబ్సైట్ లో పేర్కొన్న రుసుముతో కౌన్సిలింగ్ కు హాజరు కావాలన్నారు. ఇతర వివరాలకు రీరీరీ. కల్చఛీయ లో చూడవచ్చని రిజిస్ట్రార్ తెలి పారు.

## ఈనెల 8 నుండి ప్రేమావతిపేట, భవానీ కాలనీ, ఆరాంఘర్, జూపార్క్‌కు 95పి ఆర్టీసీ సర్వీస్

రాజేంద్రనగర్, అక్టోబర్ 7(నమస్తే ఉదయం) వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి కోటి కి 95 పి వయ ప్రేమావతిపేట, భవానీ కాలనీ, ఆరాంఘర్, జూపార్క్ మీదిగా బస్సును ఈనెల8 ప్రారంభించడం జరుగుతుందని డిపో మేనేజర్ కృష్ణారెడ్డి తెలిపారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి నుండి కోటి, సికింద్రాబాద్, మెహిదీపట్నం, ఎల్బీనగర్ రూట్లలో బస్సులు నడప వలసిందిగా యూనివర్సిటీ అధికారులు ఆర్టీసీ అధికారులకు విన్నవించడం జరిగింది. దీనిని పరిశీలించిన అధి కారులు రాజేంద్రనగర్ డిపో నుండి 95 పి , కేజీ కాలేజీ - కోటి బస్సును ప్రతిరోజు ట్రిప్పులు నడపడానికి నిర్ణయించినారు. ఈ బస్సుకు ప్రయాణీకుల నుండి తగిన ప్రతిస్పందన ఉన్నట్లయితే మరిన్ని బస్సులు భవిష్యత్తులో పెంచడానికి వీలవుతుందని బుధవారం ఉదయం 11.30 గంటల కు ఏజీ యూనివర్సిటీ , ఎస్బిఐ టెర్మినల్ వద్ద ఈ బస్సును యూనివర్సిటీ అధికారులు, ఆర్టీసీ అధికారులు కలిసి ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ హైదరాబాద్ రీజనల్ మేనేజర్ సుధా పరిమళ , ఇతర అధికారులు, యూని వర్సిటీ ఉన్నతాధికారులు పాల్గొన నున్నారు..


రాజేంద్రనగర్ లో నిరసన తెలుపుతున్న దళిత సంఘాల నాయకులు

## సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ బీఆర్ గవాయ్‌పై దాడికి యత్నించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

బుద్వేల్, అక్టోబరు 7 (నమస్తే ఉదయం) : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ పై దాడికి ప్రయత్నించిన వ్యక్తి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తు మంగళవారం రాజేంద్రనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులకు దూరంగా ఉన్నారు. రాజేం ద్రనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి.బందయ్య ఆధ్వర్యంలో న్యాయవాదులు తమ విధులకు దూరంగా ఉన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపైనే దాడికి ప్రయత్నించడం బాధాకరమన్నారు. న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేశారు.

**రాజేంద్రనగర్ లో రాజకీయ పార్టీలు, దళిత సంఘాల నిరసన**

సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ పై కోర్టు ప్రాంగణంలోనే దాడికి ప్రయత్నించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, దళిత సం ఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో వారు నిరసన వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి అంటే రాజ్యాంగం మీద దాడి అని, ప్రజాస్వామ్యం పైన దాడి అని, న్యాయం మీద దాడి అని అన్నారు. ఇది దేశానికి ఘోర అవమానకరమైన విషయం అన్నారు. నిరసన కార్యక్రమంలో పచ్చ అనిత, పంబాల రాజు, పచ్చ నర్సింగ్రావు, ఇట్యాల వెంకటేశ్, గొడుగు సంజీవ, వి.ప్రీతంరాజు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## వివాదస్పదంగా ఉన్న స్థలాలలో ఉన్న విద్యుత్ మీటర్ల గురించి విజిలెన్స్ అధికారుల తనిఖీలు

బుద్వేల్, అక్టోబరు 7 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ న్యూ గ్రీన్ సిటీ లో మంగళవారం విద్యుత్ రంగారెడ్డి సౌత్ విజిలెన్స్ విభాగం అధికారులు తనిఖీలు నిర్వహించారు. విజిలెన్స్ ఇన్స్ పెక్టర్ రామక్రిష్ణ, ఎస్ఐ శ్రీకాంత్, హెడ్ కానిస్టేబుల్ అంజిలప్ప లు ఈ తనిఖీలలో పాల్గొన్నారు. తమ ప్లాట్లలో విద్యుత్ మీటర్లు లేకున్నా, ఉన్నాయంటు అవి తమ ప్లాట్లని, తమకు ఇప్పించాలని కోరుతు కొందరు కోర్టుకు వెళ్లడంతో ఆ స్థలాలకు చెందిన పి.చక్రధారి శర్మ, పి.సౌభాగ్యవల్లి, ఎ.రజితారెడ్డి, జి.విజయేందర్రెడ్డి, సి.ఆనంద్ గౌడ్, రామిరెడ్డిలు విద్యుత్ శాఖ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ను ఆశ్రయించి తమ ప్లాట్లలో మీటర్లు లేకున్నా ఉన్నాయంటున్నారని ఫిర్యాదు చేశారు. స్పందించిన విద్యుత్ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ ముషరఫ్ పారుఖీ విచారణకు ఆదేశించారు. మంగళవారం విజిలెన్స్ అధికారులు బుద్వేల్ న్యూ గ్రీన్ సిటీ కి వచ్చి బుద్వేల్ సర్వే నెంబర్ 529, 530 లలో పి.చక్రధారి శర్మ, పి.సౌభాగ్యవల్లి. ఎ.రజతారెడ్డి, జి.విజయేందర్ రెడ్డి , సి.ఆనంద్ గౌడ్, రామిరెడ్డిలకు ఉన్న స్థలాలను పరిశీలించారు. అక్కడ ఎలాంటి విద్యుత్ మీటర్లు లేకపోవడంతో వారు స్థానికంగా పంచనామ చేసి వివరాలు సేకరించారు. అదే సమయంలో ఆ ప్లాట్లకు సంబందించి వారి వద్ద ఉన్న ధృవపత్రాలను పరిశీలించారు. ఈ సందర్బంగా పి.చక్రదారి శర్మ, జి. విజయేందర్ రెడ్డి , సి.ఆనంద్ గౌడ్, రామిరెడ్డిలు మాట్లాడుతూ, తాము 1995 ప్రాంతంలో రాములు అనే వ్యక్తి దగ్గర సర్వేనెంబరు 529, 530 లలో ఏడు ప్లాట్లను కొనుగోలు చేయడం జరిగిందన్నారు. అదే ప్లాట్లను 2018 ప్రాంతంలో తాము కొన్నట్లు అశోక్, నారాయణ, లావణ్య, చంద్రశేఖర్, నర్సింగ్ రావు లు చెబుతు తమ ప్లాట్లను కాజేయాలని చూస్తూ న్నారన్నారు. వారికి స్థలాలు విక్రయించిన వనం నారాయణరెడ్డి తాను కొనుగోలు చేసిన 2.33 ఎకరాలను 2001 నుంచి 2004 వరకు విక్రయించేశారని, తిరిగి ఆయన 2018లో తనకు స్థలాలు లేకున్నా తప్పుడు ధృవపత్రాలు సృష్టించి మరో 1400 గజాల ను విక్రయించాడని తెలిపారు. ఆ పత్రాలను చూపుతు అసలైన పట్టదారుల వద్ద కొనుగోలు చేసిన తమ స్థలాలను కాజేయాలని చూస్తున్నారన్నారు. అందుకే తాము విద్యుత్శాఖ ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లడంతో వారు విచారణ కోసం వచ్చారన్నారు.

# శివరాంపల్లి, కాటేదాన్‌లో సోమవారం రాత్రి దంచికొట్టిన వాన

బుద్వేల్, అక్టోబరు 7 (నమస్తే ఉదయం): సోమవారం అర్థరాత్రి రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి, కాటేదాన్ ప్రాంతాలలో వర్షం దంచి కొట్టింది. భారీ వర్షానికి శివరాంపల్లి ఊర చెరువు క్రింది భాగంలో ఉన్న రోడ్డు పై వరద నీరు నిలచి చెరువు ను తలపించింది. మం గళవారం ఉదయం వరకు రోడ్డుపై వరద నీరు ఉండటంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగాయి. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడానికి, ఉద్యోగులు డ్యూటీలకు వెళ్లడానికి ఇబ్బందులు పడ్డారు. ఊర చెరవు, చెరువు ఎఫ్ టీ ఎల్, బఫర్ జోన్, చెరువుకు పై నుంచి ఉన్న కాలువ కబ్జా కావడంతోనే ఈ దుస్థితి నెలకొందని స్థానికులు వాపోయారు. హైడ్రా అదికారులు విచారణ చేసి భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు రాకుండ చూడాలని కోరారు. మంగళవారం ఉదయం హైడ్రా సిబ్బంది రోడుపై నిలచిన వరద నీరు వెళ్లడానికి పనులు చేయడంతో సమస్యకు పరిష్కారం లభించింది

**నీటితో మునిగిపోయిన కాటేదాన్ విద్యుత్ సబ్ స్టేషన్ :**

లో తట్టు ప్రాంతంలో ఉన్న కాటేదాన్ విద్యుత్ సబ్ స్టేషన్ సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి నీట మునిగింది. దీంతో సబ్ స్టేషన్ పరిధిలో కరెంటు సరఫరాలో అంతరాయం ఏర్పడింది. రాత్రి నుంచి స్థానిక ప్రజలకు కరెంటు లేకపోవడంతో నానా ఇబ్బందులు పడ్డారు. హైడ్రా సిబ్బంది యంత్రాల ద్వారా విద్యుత్ సబ్ స్టేషన్ లో నిలిచిన నీటిని తొలగించడానికి పనులు చేపట్టారు. నీట మునిగిన విద్యుత్ సబ్ స్టేషన్ ను విద్యుత్ శాఖ డైరెక్టర్ నర్సింహులు పరిశీలించారు. సమస్యకు శాశ్వత పరిష్కారం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.


చెరువులా మారిన శివరాంపల్లి రోడ్డు


కాటేధాన్ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిలచిన వరద నీరు

**నాలా కబ్జా తోనే సబ్ స్టేషన్ లోకి వరద నీరు వస్తుంది : కాటేధాన్ విద్యుత్ ఏడీఈ ఈశ్వర ప్రసాద్**

కాటేదాన్ విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో ఉన్న నాలాను కబ్జా చేయడం వల్లే సబ్ స్టేషన్ లోకి వరద నీరు వస్తుంది. దీంతో సబ్ స్టేషన్ లోని రూ. 15 లక్షల విలువైన పరికరాలు పాడయ్యాయి. వర్షం పడినప్పుడల్లా ఇదే పరిస్థితి నెలకొంటుంది. నాలా కబ్జాను తొలగిస్తే సమస్యకు పరిష్కారం చూపవచ్చు. హైడ్రా అధికారులకు కూడా ఫిర్యాదు చేశాం. మంగళవారం ఉదయం 11 గుటల వరకు హైడ్రా సిబ్బంది యంత్రాల ద్వారా నీటిని తోడటంతో నీరంత పోయింది. ఆ తర్వాతనే కరెంటు సరఫరాను పునరుద్దరించాం. కాటేదాన్ విద్యుత్ సబ్ స్టేషన్ ను విద్యుత్ శాఖ డైరెక్టర్ (ఆపరేషన్), చీఫ్ ఇంజనీర్ పాండ్యానాయక్ ఎస్ఈ శ్రీరామ్మోహన్, డీఈ రత్నాకర్రావు లు సందర్శించారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733